PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

సోమవారం 12-10-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :132 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్



## అమెరికా సీనియర్ కమాండర్ ఎదుటే..

## ఎఫ్-35పై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ చురకలు

- ఎఫ్-35పై అమెరికాకు ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ చురకలు.
- భారత అధికారులను ఎఫ్-35 దగ్గరకు కూడా రానివ్వరని వ్యాఖ్య.
- ఎఫ్-35 విక్రయంపై అమెరికా నుంచి అధికారిక ప్రతిపాదన రాలేదని వెల్లడి.
- సుఖోయ్ ఎస్‌యూ-57 విమానాలను భారత్‌కు ఇచ్చేందుకు రష్యా సిద్ధం.
- ఎస్‌యూ-57 కొనుగోలుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్న ఐఏఎఫ్ చీఫ్.

అధునాతన ఎఫ్-35 యుద్ధ విమానాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధంగా ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. అయినప్పటికీ ఈ విషయంలో ఒప్పందం కుదరకపోవడంపై భారత వైమానిక దళం చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జోధ్‌పూర్‌లో జరిగిన 'తరంగ్ శక్తి-2026' ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ.. అమెరికాకు చెందిన ఎఫ్-35 యుద్ధవిమానాల దగ్గరకు కూడా భారత అధికారులను ఆ దేశ సిబ్బంది రానివ్వరని వ్యాఖ్యానించారు. కానీ, దానిని భారత్‌కు విక్రయించడం గురించి మాత్రం మాట్లాడుతుంటుందని అమెరికాకు చురకలు అంటించారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేసినప్పుడు యూఎస్ పసిఫిక్ ఎయిర్ ఫోర్సెస్ కమాండర్ జనరల్ కెవిన్ ఆయన పక్కనే ఉండడం గమనార్హం. తమ ఐదో తరం ఫీ-35 యుద్ధ విమానాలను భారత్‌కు విక్రయించేందుకు అమెరికా ఏదైనా అధికారిక ప్రతిపాదన చేసిందా అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. ఐఏఎఫ్ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫీ-35 విషయంలో అగ్రరాజ్యం నుంచి ఎటువంటి అధికారిక ప్రతిపాదన అందలేదని స్పష్టం చేశారు.

2లో ▸

## మరణ వార్తను దీప్కేకు వెంటనే చెప్పాం.

వీడియో విడుదల చేసిన దిల్లీ పోలీసులు



2లో ▸

- దీప్కే నానమ్మ మరణవార్తపై దిల్లీ పోలీసుల వీడియో.
- వెంటనే సమాచారం ఇచ్చామని పోలీసుల వెల్లడి.
- అంత్యక్రియలకు వెళ్లేందుకు సాయం ఆఫర్.
- సాయాన్ని దీప్కే తిరస్కరించారని ప్రకటన.
- విమానంలో దీప్కేను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

## వైల్డ్‌లైఫ్ పార్క్

ఎన్‌క్లోజర్‌లోకి దూకిన వ్యక్తి..

## పులి దాడిలో మృతి..!



2లో ▸

- పులి ఎన్‌క్లోజర్ లోకి దూకిన వ్యక్తి ఆ క్రూరమృగం దాడిలో ప్రాణాలు కోల్పోయాడు.
- ఈ ఘటన ఇంగ్లాండ్‌లోని యార్క్‌షైర్ వైల్డ్‌లైఫ్ పార్క్‌లో చోటుచేసుకుంది.

## దిల్లీలో మరోసారి ఉద్రిక్తతలు.. ఆందోళనకారుల అరెస్ట్



2లో ▸

- దిల్లీలో సీఈసీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాల నిరసన.
- కన్నాట్ ప్లేస్‌లో ఆందోళనకారుల అరెస్ట్.
- సీఈసీపై సీజేఐకి లేఖ రాసిన ఖర్గే, రాహుల్ గాంధీ.
- సోమవారం సీజేఐతో కాంగ్రెస్ నేతల భేటీ.

## ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తా..: రామచందర్‌రావుకు పొన్నం సవాల్



హైదరాబాద్: ఓటు కోల్పోయిన ఒక్కరినైనా చూపించగలరా.. అంటూ తెలంగాణ భాజపా చీఫ్ రామచందర్‌రావు చేసిన సవాల్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తానని.. తేదీ, సమయం చెప్పాలని సవాల్ విసిరారు 'సర్' పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారని ఆరోపించారు. రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు, హైదరాబాద్‌లో 40లక్షల ఓట్లు పోయాయన్నారు. ఓటరు జాబితా సమగ్ర ప్రక్షాళనను సరిగా చేయాలని.. అంతేగానీ ఓటు కోసం కొట్లాడేవారిని దూషించడం తగదన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో.. అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు.

## డ్రగ్స్ పెడ్లర్లకు అడ్డాగా గోవా: రేవంత్‌రెడ్డి




- గోవా డ్రగ్స్ పెడ్లర్లకు అడ్డాగా మారింది: రేవంత్‌రెడ్డి.
- గోవాలో భూములు అన్యాక్రాంతమవుతున్నాయని విమర్శ.
- యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చారని ఆరోపణ.
- పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లు తొలగిస్తున్నారని వ్యాఖ్య.
- మూడోసారి బీజేపీని నమ్మి మోసపోవద్దని గోవా ప్రజలకు పిలుపు.

2లో ▸

## ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు ఉండాలి

ఇందుకు రాజ్యాంగ సవరణ జరగాలి



- రాజ్యంగా సవరణ కోసం మనమంతా పోరాడాలి
- ఈ దేశంలో ఉన్న కమిషన్లన్నీ అడ్వయిజరీ బాడీలుగానే మిగిలిపోయాయి
- కంపీటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా, ఎలక్షన్ కమిషన్ కు ఉన్న అధికారాలు ఎస్సీ కమిషన్ కు ఉండాలి
- ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

2లో ▸

## విజయవాడ సరస్ మేళా.. దేశానికి ఆదర్శం కావాలి:



అమరావతి: ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఇక్కడ జరిగే సరస్ మేళా.. దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. వివిధ శాఖల అధికారులు, మంత్రులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. విజయవాడ ఉత్సవ్ 2.0లో సెలబ్రేషన్, ట్రెడిషన్ ఉండాలని, దేవాదాయ, పర్యాటకశాఖ, జిల్లా యంత్రాంగం కలిసి ఉత్సవాలను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

పేజి 2లో ▶

## అన్ని రంగాల్లో ఏపీ అభివృద్ధి చెందుతోంది: చిరంజీవి



2లో ▸

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
12-10-2026

# సంపాదకీయం

## సుప్రీంకోర్టు సీరియస్‌గా ఉంటేనే!

ఏది నిజం? ఏది అబద్ధం! అని ఎవరు చెప్పాలి? ఎవరి మాటలు నమ్మాలి? ఇంత పెద్ద దేశంలో ఏది సత్యమో? ఏది అసత్యమో? చెప్పగలిగే వ్యవస్థే లేదా? ప్రజలలో విశ్వాసం నింపగలిగే వ్యవస్థ ఒక్కటి కూడా మిగలలేదా? ప్రభుత్వాలకు భయపడుతూనో లేక ప్రభుత్వాలను తిట్టుకుంటూనో బతికేయాలా? ఓటర్ల జాబితా నిశిత పరిశీలన పేరిట ఓట్ల చోరీ జరుగుతోందన్న ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం ఉందా? ఈ అంశంపై ప్రభుత్వంగానీ, ఎన్నికల కమిషన్‌గానీ ఎందుకు నోరు మెదపడం లేదు? ఆందోళనలతో దేశ రాజధాని అట్టుడుకుతున్నప్పటికీ న్యాయ వ్యవస్థ సైతం ఎందుకు మౌనంగా ఉంటోంది? ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాథమిక హక్కు అయిన ఓటును చోరీ చేస్తున్నారని ఆరోపిస్తున్నప్పుడు అందులో నిజం ఉందో లేదో చెప్పాల్సిన బాధ్యత సంబంధిత వ్యవస్థలకు లేదా? దేశ ప్రజలను వేధిస్తున్న ప్రశ్నలు ఇవి! ఎస్‌ఐఆర్ విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు వివాదం ఎందుకు ఏర్పడింది? అన్న ప్రశ్నకు కూడా సమాధానం లభించడం లేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో అటు ప్రతిపక్ష పార్టీలు, ఇటు కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఎన్నికల కమిషన్ బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోవడం ఏమిటి? తాము ఆదేశాలు ఇవ్వకపోయినా ఫాం--6లో మార్పులు చేశారని స్వయంగా సుప్రీంకోర్టు చెబుతున్నప్పటికీ... ఆ విషయమై దేశ ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు లేదా? దేశంలో ఓట్ చోరీ జరుగుతోందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. అయితే, ఎస్‌ఐఆర్ విషయంలో ఎన్నికల కమిషనర్ల మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకున్నాయని ఒక ఆంగ్ల పత్రిక వార్త ప్రచురించే వరకు ఓటు చోరీ అంశాన్ని ప్రజలు సీరియస్‌గా తీసుకోలేదు. ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు ఏర్పడుతూనే ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ ఎన్నిక సందర్భంగా ఈ ప్రక్రియపై చర్చ తీవ్రంగా వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టును ఆశ్రయించి స్వయంగా కోర్టులో వాదించారు. అయితే ఓటర్లను అక్రమంగా తొలగిస్తున్నారన్న ఆధారాలు ఉంటే మళ్లీ తమను ఆశ్రయించవచ్చునని పేర్కొంటూ సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో తొలగించిన ఓటర్లను ఎన్నికల తర్వాత మళ్లీ జోడించినట్టుగా వార్తలు వచ్చాయి. దీంతో ప్రతిపక్షాల ఆరోపణలకు బలం చేకూరినట్టయింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. ప్రతిపక్షాలతో కాక్రోచ్ జనతా పార్టీ కూడా స్వరం కలిపింది. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా జ్ఞానేశ్ కుమార్ అనే ఒక్క వ్యక్తి అనుకుంటే 13 కోట్ల మంది ఓటర్లను జాబితాల నుంచి తొలగించగలరా? ఇంత పెద్ద దేశంలో, ఎన్నికల కమిషన్ అజమాయిషీలో లక్షలాది మంది ఉద్యోగులు పనిచేస్తారు. జ్ఞానేశ్ కుమార్ కోరుకున్నంత మాత్రాన వాళ్లందరూ తప్పుడు పనులు చేయడానికి సిద్ధపడతారా?

సందట్లో సడేమియా అన్నట్టుగా 2024లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో కూడా ఫలితాలు తారుమారు అయ్యాయని కొందరు ఆరోపించడం మొదలెట్టారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఎన్నికల ఫలితాలు ఉంటే ప్రజల్లో అశాంతి ఏర్పడదా? 'దున్నపోతు ఈనింది అంటే దూడను కట్టేయమను' అన్న చందంగా కొంత మంది స్వరం కలిపారు. ఆంధ్రప్రదేశ్ విషయమే తీసుకుందాం! ఆ రాష్ట్రంలో కూడా ఎన్నికల విధుల్లో లక్షలాది మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వారిలో తెలుగుదేశం పార్టీ అభిమానులతో పాటు వైసీపీ అభిమానులు కూడా ఉంటారు కదా? ఉన్న ఓట్ల సంఖ్య కంటే అధికంగా ఓట్లు పోలైనట్టుగా రికార్డులు సృష్టించినా, ఈవీఎంలలో మార్పులు చేసినా వైసీపీ అభిమానులు ఊరుకుంటారా? ఎన్నికల సందర్భంగా రిగ్గింగ్ చేయడం, దొంగ ఓట్లు వేయడం మనకు తెలిసిందే. ఇప్పుడు సరికొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. పోలింగ్ కేంద్రాలలో మొత్తం ఓట్లు ఎన్ని? పోలైన ఓట్లు ఎన్ని? అన్నది సరిచూసుకొని ప్రిసైడింగ్ అధికారి సంతకం చేస్తారు. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగినప్పుడు ఓట్ల రిగ్గింగ్ జరిగిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈవీఎంల వాడకం మొదలయ్యాక రిగ్గింగ్ ఆరోపణలు తెరమరుగయ్యాయి. అయితే ఓడిన పార్టీలు ఫలితాలు వెలువడిన తర్వాత ఈవీఎంల గోల్‌మాల్ జరిగిందని కొద్ది రోజులు ఆరోపించి, ఆనక మౌనంగా ఉండిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎన్నికలు జరిగి రెండున్నరేళ్లు పూర్తవుతున్న వేళ ప్రజా తీర్పును తారుమారు చేశారన్న వాదనలు మొదలయ్యాయి. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి సహా ఆయనకు మద్దతు ఇస్తున్న వారందరూ ఈ వాదనలను నమ్ముతున్నారు. జగన్‌రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించారన్న వాస్తవాన్ని అంగీకరించలేకపోతున్నారు. బటన్లు నొక్కడం ద్వారా జగన్‌రెడ్డి అద్భుతమైన పాలన అందించారని ఇలాంటి వారంతా బలంగా నమ్ముతున్నారు. ఈ క్రమంలో గత ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఓడిపోలేదనేదాకా ప్రచారం చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి రాజకీయ పార్టీలు ఏవేవో చెబుతుంటాయి. నిజానికి వారు కూడా తమ వాదనలను సీరియస్‌గా తీసుకోరు. అయితే మేధావులు, తటస్థ వాదులమని చెప్పుకొనేవారు కూడా ఈవీఎంల గోల్‌మాల్ జరిగిందని మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది. 2019 ఎన్నికల తర్వాత ఓటమి నెపాన్ని ఈవీఎంలపై వేయడానికి చంద్రబాబు ప్రయత్నించినప్పుడు ఎగతాళి చేసినవాళ్లు కూడా ఇప్పుడు ఈవీఎంలను నిందించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉంది. 'ఎన్నికల్లో మేమే గెలిచాం లేదా ఫలానా వాళు గెలిచారు. గెలిచినవాళ్లే పరాజితులు' అని చెప్పుకోవడం వల్ల ఆత్మానందం లభిస్తే లభించవచ్చునుగానీ సామాన్య ప్రజలకు వ్యవస్థల పట్ల నమ్మకం పోతుందన్న వాస్తవాన్ని మేధావులుగా చలామణి అవుతున్న వాళ్లు ఆలోచించాలి కదా!

### అదే జరిగి ఉంటే...

జాతీయ స్థాయిలో ఓట్ చోరీ జరుగుతోందన్న ఆరోపణల విషయానికి వద్దాం! ఇందులో ఎంత నిజం ఉంది? ఎన్నికల కమిషనే ఈ అక్రమానికి పాల్పడుతోందా? లేక రాజకీయ పార్టీలు ఆ పని చేస్తున్నాయా? అన్నది తేలాల్సి ఉంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పని చేయిస్తున్నారన్నది ప్రతిపక్షాల తాజా ఆరోపణ. ఓట్ల చోరీ ద్వారా భారతీయ జనతా పార్టీ వరుస విజయాలు సాధిస్తోందన్న ఆరోపణలే నిజమైతే 2024లో బీజేపీ సొంతంగా మెజారిటీ సీట్లు సాధించలేకపోవడం ఏమిటి? ఎన్నికల ప్రచారం సందర్భంగా చెప్పుకున్నట్టుగా సొంతంగా 400 సీట్లు గెలవడానికి ఎవరు అడ్డొస్తారు? ఇలాంటి సందేహాల నడుమ ప్రతిపక్షాల ఆరోపణల్లో పస లేదేమోనన్న సందేహం కలుగుతోంది. అయితే, ఎస్‌ఐఆర్ ప్రక్రియ ద్వారా అక్రమ వలసదారులు, డూప్లికేట్ ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తారు. మన దేశంలో పలువురికి ఒకచోటికంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు ఉంటోంది. హైదరాబాద్ విషయమే తీసుకుందాం! తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కూడా హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వారిలో అత్యధికులకు తమ స్వస్థలాలతో పాటు హైదరాబాద్‌లో కూడా ఓటు హక్కు ఉంటోంది. ఎస్‌ఐఆర్ వల్ల ఇలాంటి వారి ఓట్లు తొలగిపోతాయి. జరగాల్సింది ఇదే! అయితే రాజకీయ పార్టీల కుయుక్తుల వల్ల ఓట్ల తొలగింపు జరుగుతున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వర్గం వారి ఓట్ల తొలగింపుపై భారతీయ జనతా పార్టీ దృష్టి పెట్టిందని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ పాత్ర ఏమిటి? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒక్కరే దేశవ్యాప్తంగా ఓట్లు తొలగించలేరు కదా? లక్షలాది మంది బీఎల్‌ఓలు ఎస్‌ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్నప్పుడు వారిలో అన్ని వర్గాల వారూ ఉంటారు. వాళ్లందరూ బీజేపీకి అనుకూలంగా పనిచేశారని చెప్పలేం కదా? బీఎల్‌ఓల పనితీరులో లోపాలు ఉంటే ఉండవచ్చునుగానీ మొత్తం ప్రక్రియ అపసవ్యం అని చెప్పలేని పరిస్థితి. శుక్రవారం నాడు కొన్ని ఉప ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అన్ని చోట్లా అధికార పార్టీయే గెలిచింది. తమిళనాడు విషయమే తీసుకుందాం! తాజా ఎన్నికల్లో అన్నాడీఎంకే తరఫున నెగ్గి ముఖ్యమంత్రి విజయ్ పార్టీలో చేరిన ఇద్దరు రాజీనామా చేయడంతో జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీనే గెలిచింది. ఆ రెండు నియోజకవర్గాలూ అన్నాడీఎంకేకు బలమైన సీట్లు. కానీ ఈ రెండు చోట్లా డీఎంకే ద్వితీయ స్థానానికే పరిమితమైంది. కేంద్రంలో బీజేపీ పెద్దలు, డీఎంకే అధినేతకు మధ్య లోపాయికారీ అవగాహన ఉందని ప్రచారం ఉంది. అలాంటప్పుడు అక్కడ ఫలితాలు డీఎంకేకు అనుకూలంగా రావాలి కదా? కానీ అధికార పార్టీకి అనుకూలంగానే ఫలితాలు వచ్చాయి కదా? ఈ నేపథ్యంలోనే ఓట్ చోరీపై ప్రతిపక్షాల ఆరోపణలు నమ్మాలో, ఎన్నికల కమిషన్ చెబుతున్నది నమ్మాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. సందేహాలు నివృత్తి చేయవలసినవారు మౌనంగా ఉండిపోవడంతో అనుమానాలు బలపడటం సహజం.ప్రతిపక్షాలతోపాటు కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన ఆందోళనను పోలీసు బలగాలను ప్రయోగించి అణచివేయడం సమస్యకు పరిష్కారం కాదు. ఎస్‌ఐఆర్

## ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు ఉండాలి

మొదటిపేజీ తరువాయి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సహా దేశంలో ఉన్న అన్ని కమిషన్లకు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు ఉండాలని.. అందుకోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరముందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేవలం అడ్వయిరీ బాడీగా ఉన్న కమిషన్ కు రాజకీయ నాయకులు లేదా రిటైర్డ్ జడ్జిలలో ఎవరు ఛైర్మన్ గా ఉన్న ప్రయోజనం ఉండదని అన్నారు. ముందు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు వచ్చేలా మనం పోరాటం చేయాలని సూచించారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్న ఆ దిశగా ఎవరూ ఆలోచించకపోవడం విచారకరమన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ జరిగేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లు ఇచ్చిన వందలాది తీర్పులను అసలు అమలు చేయడమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో ఓ ఉద్యోగి ప్రమోషన్ కు సంబంధించి ఎస్సీ కమిషన్ ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేశారని ఆ కేసులో ఎస్సీ కమిషన్ తీర్పును అమలు చేయాలన్న రూల్ లేదని హైకోర్టు కొట్టివేసిందన్నారు. నేరెళ్ల సంఘటనకు సంబంధించి ఇప్పటికీ ఎస్సీ కమిషన్ రిపోర్ట్ ఇవ్వలేదని.. ఒక వేళ ఇచ్చినా ఆ రిపోర్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్న రూల్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లు టూత్ లెస్ టైగర్లు అన్న విధంగా మారిపోయాయని విచారం వ్యక్తం చేశారు.

ఈసీ, సెబీ తరహా చర్యలు చేపట్టే అధికారం ఉండాలి

ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగాలంటే ఆయా కమిషన్లు చెబితే కచ్చితంగా చర్యలు తీసుకునే విధానం ఉండాలని కవిత అన్నారు. ఎలక్షన్ కమిషన్, కంపీటీషన్ ఆఫ్ ఇండియా, సెబీ లాంటి సంస్థలకు డైరెక్ట్ గా చర్యలు తీసుకునే అధికారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అందుకే అక్కడికొచ్చే సమస్యలు వెంటనే పరిష్కారమవుతున్నాయని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ కు ఉన్న అధికారాల కారణంగానే దేశంలో 13 కోట్ల మంది ఓట్లు తొలగించిందన్నారు. మన వద్ద మహిళ, చిల్డ్రన్, మానవ హక్కుల కమిషన్లు కూడా అడ్వయిజరీ బాడీలేనన్నారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో మానవ హక్కుల కమిషన్ కు అన్ని అధికారులుంటాయని చెప్పారు. మన దేశంలో మాత్రం సామాన్యులకు కాకుండా వ్యాపార వేత్తలకు మాత్రమే ప్రత్యేక కమిషన్లు, హక్కులున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెబీ లాంటి వ్యాపారులకు ఉపయోగపడే సంస్థకు సర్వ అధికారాలు ఇచ్చారని చెప్పారు. ఆ సంస్థలో అంబానీ, అదానీ మనుషులు ఉండటంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ పారిశ్రామిక వేత్తలు ఎవరైనా వస్తే ఎదగనివ్వటం లేదన్నారు.

అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు

తెలంగాణలో ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఒక్కటిగా ఉందని..కానీ ఎస్సీలకు, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లు ఉండాల్సిన అవసరముందని కవిత చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. అప్పటి వరకు అందుకోసం పోరాటం చేస్తామని చెప్పారు. కేంద్రంలో, ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లు ఉండేవని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను వేర్వేరుగా కాకుండా కలిపి ఉంచారన్నారు. ఎస్టీల సమస్యలు వేరైతే, ఎస్సీల సమస్యలు వేరని ఆమె చెప్పారు. వేల ఏళ్లుగా అగ్రకులాల కారణంగా ఎస్సీ లు వివక్ష, దోపిడీ, అత్యాచారాలు, అవమానాలు ఎదుర్కొని ఎంతో అన్యాయానికి గురయ్యారన్నారు. ఎస్టీలు ఎప్పుడు స్వాతంత్రంగా ఉండేవాళ్లని వాళ్ల పోరాటం వేరని చెప్పారు. ప్రజల బాధలు తెలిసిన వ్యక్తులు కమిషన్ ఛైర్మన్ గా ఉంటేనే ఆయా వర్గాల వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో ఉన్నట్లుగానే రాజకీయాల్లోనూ కొంతమంది చెడ్డవాళ్లు ఉంటారని.. అంతమాత్రాన మొత్తం వ్యవస్థను తప్పుబట్టటం సరికాదని అన్నారు. ప్రజల అర్ధత తెలిసిన వారిని కమిషన్ ఛైర్మన్ గా నియమిస్తే బాగుంటుందన్నారు. దాని కన్నా ముందు ఎన్ ఫోర్సెబుల్ అధికారాల కోసం పోరాటం ముఖ్యమని సూచించారు.

## డ్రగ్స్ పెడ్లర్లకు అడ్డాగా గోవా: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

పనాజీ: గోవాలోని భూములు అన్యాక్రాంతమవుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భాజపాతో ఇక్కడి ప్రజలు విసిగిపోయారని చెప్పారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్ కాదు.. ప్రాపర్టీ సావంత్ అంటున్నారని వ్యాఖ్యానించారు. గోవా పర్యటనకు వెళ్లిన ఆయన.. అక్కడ ఏర్పాటు చేసిన 'గోయ్ రాఖోన్న్' యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దిల్లీలో నిరసనల వల్ల రాహుల్ గాంధీ రాలేకపోయారని, ఆయన ప్రతినిధిగా ఇక్కడికి వచ్చానని చెప్పారు.

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ పేరుతో ప్రధాని మోదీ.. పేదల ఓట్లను తొలగిస్తున్నారని విమర్శించారు. పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు. "గోవా యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చారు. ఈ రాష్ట్రాన్ని డ్రగ్స్ పెడ్లర్ల అడ్డాగా మార్చారు. రెండుసార్లు గోవా ప్రజలు మోసపోయారు. మూడోసారి భాజపాను నమ్మి గోవా ప్రజలు మోసపోవద్దు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## బీసీలు రాజకీయంగా ఎదగొద్దనే గొడ్డలిపార్టీ కుట్ర: నిమ్మల



పాలకొల్లు: తెదేపాతోనే బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ స్వాతంత్ర్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. బీసీలకు 34శాతం రిజర్వేషన్లు ఇస్తే.. కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని మండిపడ్డారు. బీసీలు రాజకీయంగా ఎదగకూడదనే గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో విద్యుత్ సౌకర్యాన్ని నిమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజారెడ్డి నుంచి జగన్ వరకు ఆ కుటుంబం బీసీలను అణగదొక్కుతోందని ఆరోపించారు.

## బస్సులో ప్రయాణిస్తూ.. గుండెపోటుతో యువకుడి మృతి

చౌటుప్పల్: ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తుండగా గుండెపోటు రావడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఆదివారం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా నాదెండ్ల గ్రామానికి చెందిన గంగవరపు చైతన్య (33) ఐదేళ్ల క్రితం యూకే వెళ్లి మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. రెండు నెలల క్రితం హైదరాబాద్‌కు వచ్చి అద్దె గదిలో ఉంటూ రీసెర్చ్ స్కాలర్‌గా ఉన్నత చదువులు కొనసాగిస్తున్నాడు. ఈ నెల 10న ఉదయం తన అన్న గంగవరపు అవినాశ్‌కు ఫోన్ చేసి, ఛాతినొప్పితో బాధపడుతున్నానని, ఇంటికి వస్తానని తెలిపాడు.

## అమెరికా సీనియర్ కమాండర్ ఎదుటే..

మొదటిపేజీ తరువాయి

రష్యా (=బంంఖు) తమ ఐదోతరం అత్యాధునిక స్టెల్త్ యుద్ధ విమానం సుఖోయ్ ఎస్‌యూ-57 (ాబ-57)ను భారత్‌కు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అయితే ఆ విమానాన్ని కొనుగోలు చేయాలా వద్దా అనే విషయంపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. కాగా, జోధ్‌పూర్‌లో 'తరంగ్ శక్తి-2026' పేరుతో నిర్వహించిన యుద్ధ విమానాల విన్యాసాలలో భారత వైమానిక దళంతో పాటు మరో ఏడు దేశాలకు చెందిన వైమానిక దళాలు పాల్గొన్నాయి.

## మరణ వార్తను దీప్కేకు వెంటనే చెప్పాం.

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు ఆయన నానమ్మ మరణవార్తను తెలియజేయలేదన్న ఆరోపణలను దిల్లీ పోలీసులు ఖండించారు. ఆ విషాద వార్తను అత్యంత సున్నితంగా ఆయనకు తెలియజేశామని, అంత్యక్రియలకు సొంత ఊరు వెళ్లేందుకు ప్రయాణ ఏర్పాట్లలో సాయం చేస్తామని కూడా చెప్పామన్నారు. ఈ మేరకు ఆదివారం ఓ వీడియోను విడుదల చేశారు.

తన కుమారుడికి నానమ్మ మరణవార్తను చెప్పలేదని దీప్కే తల్లి ఆరోపించారు. సీజేపీ కూడా ఇదే తరహా ఆరోపణలు చేయడంతో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నేహా యాదవ్ విలేకరుల సమావేశంలో ఈ వీడియోను మీడియాకు ప్రదర్శించారు. సమాచారం అందిన వెంటనే దీప్కేకు నానమ్మ మరణవార్త గురించి, అంత్యక్రియలు జరిగే సమయం గురించి తెలియజేశామని నేహా యాదవ్ చెప్పారు. మానవతా దృక్పథంతో సొంతూరు వెళ్లేందుకు అవసరమైన సాయమూ అందిస్తామన్నారు. కానీ ఆ సహాయాన్ని తీసుకునేందుకు ఆయన నిరాకరించారని తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు కూడా అవకాశం కల్పించామన్నారు. జంతర్ మంతర్ వద్ద నిరసనకు వెళుతుండగా.. విమానంలో ఉండగానే దీప్కేను అదుపులోకి తీసుకున్నారు. మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచాక విడుదల చేశారు.

## వైల్డ్‌లైఫ్ పార్క్ ఎన్‌క్లోజర్‌లోకి దూకిన వ్యక్తి.. పులి దాడిలో మృతి..!

మొదటిపేజీ తరువాయి

పులి ఎన్‌క్లోజర్ లోకి దూకిన వ్యక్తి ఆ క్రూరమృగం దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఇంగ్లాండ్‌లోని యార్క్‌షైర్ వైల్డ్‌లైఫ్ పార్క్ లో చోటుచేసుకుంది. శనివారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఓ వ్యక్తి సిబ్బంది కళ్లుగప్పి పులి ఎన్‌క్లోజర్‌లోకి ప్రవేశించాడు. దీంతో పులి ఒక్కసారిగా అతడిపై దూకి తీవ్రంగా గాయపర్చింది. అతడిని కాపాడడానికి సిబ్బంది ఎంత ప్రయత్నించినప్పటికీ లాభం లేకుండా పోయింది. పులి దాడిలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడికి సంబంధించిన వివరాలను అధికారులు వెల్లడించలేదు. ఘటన నేపథ్యంలో ఆదివారం వైల్డ్‌లైఫ్ పార్క్‌ను మూసివేశారు.

ఈ ఘటనలో పులిపై కాల్పులు జరిపినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని.. అది ఎన్‌క్లోజర్‌లోనే ఉందని వైల్డ్‌లైఫ్ పార్క్ యాజమాన్యం వెల్లడించింది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపింది. ఎన్‌క్లోజర్‌లోకి ప్రవేశించిన వ్యక్తిపై పులి దాడి చేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## దిల్లీలో మరోసారి ఉద్రిక్తతలు.. ఆందోళనకారుల అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

దేశరాజధానిలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. సీఈసీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. కన్నాట్ ప్లేస్‌లో ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాలు నిరసన చేపట్టడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలపై భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వెల్లడించారు. సోమవారం సాయంత్రం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలవనున్నట్లు తెలిపారు.

కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలు, ఓట్ల తొలగింపుపై జోక్యం చేసుకోవాలని సీజేఐకి విజ్ఞప్తి చేయనున్నట్లు ఖర్గే (ఖష్ఘుతీస్త్రవ) పేర్కొన్నారు. శనివారం దిల్లీలో అప్రకటిత అత్యవసర పరిస్థితి ఏర్పడిందని.. నేడు కూడా అది కొనసాగుతోందని విమర్శలు గుప్పించారు. 'శనివారం ప్రధాని, హోంమంత్రి కలిసి దిల్లీలో గందరగోళం సృష్టించారు. 32వేల మంది పోలీసులు, 7,500 మంది సీఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. యువత ఆందోళన పట్ల ప్రభుత్వం భయపడుతోందనడానికి ఈ చర్యలే నిదర్శనం. దిల్లీలో వారు విధించిన ఆంక్షలు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. ప్రజాస్వామ్యాన్ని, ప్రజల రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది' అని ఖర్గే పేర్కొన్నారు.

## విజయవాడ సరస్ మేళా.. దేశానికి ఆదర్శం కావాలి:

మొదటిపేజీ తరువాయి

మరోవైపు 'అడవి తల్లి బాట'ను ముందుకు తీసుకెళ్తున్న పవన్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఆదివాసీలకు రోడ్డు సౌకర్యం కల్పించి, డోలీ మోతలకు విముక్తి కల్పిస్తున్నట్లు చెప్పారు. 'అడవితల్లి బాట' తొలి దశను విజయవంతంగా పూర్తి చేశారని, 1,976 కి.మీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కేవలం రోడ్లు వేయడమే కాకుండా.. ఆదివాసీల కష్టాలకు విముక్తి కల్పిస్తున్నారని కితాబిచ్చారు. ఈ మహత్తర యజ్ఞం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

## అన్ని రంగాల్లో ఏపీ అభివృద్ధి చెందుతోంది: చిరంజీవి

మొదటిపేజీ తరువాయి

కపిలేశ్వరపురం: ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో అనేక రంగాల్లో పురోగతి కనిపిస్తోందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురంలో పర్యటించిన ఆయన.. జీఎస్‌ఎల్ ఆస్పత్రి, సూర్య ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణపైనా తన అభిప్రాయాలను వెల్లడించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే హానిని గుర్తించి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చాలా కాలం తర్వాత కోనసీమ ప్రాంతానికి చిరంజీవి రావడంతో అభిమానుల్లో సందడి నెలకొంది.

# ఆందోల్ లో ఘనంగా MGR ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

ఆందోల్ లో ఘనంగా MGR ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం



**ఆందోల్ - జోగిపేట్ సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ ఆదివారం 12-10-2026 ఆందోల్:**
ఆందోల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వీ+= ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆందోల్ మండల్ లోని అన్ని పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రముఖులు పార్టీ రాజకీయాలకతీతంగా హాజరై సందడి చేశారు. నూతన ఫంక్షన్ హాల్ అత్యాధునిక సౌకర్యాలతో, పెద్ద పార్కింగ్ స్థలంతో అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివాహాది శుభకార్యాలకు, ఇతర వేడుకలకు ఈ హాల్ ఎంతో అనుకూలంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు వీ+= ఫంక్షన్ హాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ఆందోల్ ప్రాంత అభివృద్ధిలో ఇలాంటి ఫంక్షన్ హాల్స్ రావడం శుభపరిణామం అన్నారు. ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.
12

# చౌటకూర్‌లో బీజేపీలోకి 100 మంది యువకుల చేరిక

శివంపేటలో వివిధ పార్టీల నుంచి యువకులు, నాయకుల చేరిక



**చౌటకూర్, అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం శివంపేట గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 100 మంది యువకులు, నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి చంటి దేవిక ప్రభురెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు బీజేపీ ఆధ్వర్యంలో 'సేవా సంకల్ప అభియాన్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అభియాన్‌లో భాగంగా రక్తదాన శిబిరాలు, సేవా జ్యోతి యాత్రలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా సుమారు 25 ఏళ్లుగా ప్రజాసేవలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. సాధారణ ప్రచారక్ స్థాయి నుంచి దేశ ప్రధానిగా ఎదిగిన ఆయన ప్రస్థానాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీలో నూతనంగా చేరిన యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ హెల్త్ క్యాంపు ప్రారంభించిన జనసేన నాయకులు: ముమ్మరెడి ప్రేమ కుమార్

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**
కూకట్ పల్లి నియోజకవర్గం గాయత్రి నగర్ డివిజన్ వేవేకానంద నగర్ రాయల్ ఓక్స్ స్కూల్ లో జనసేన పార్టీ వీర మహిళల ఆధ్వర్యంలో రివైవ్ మల్టీ స్పెషల్ హాస్పిటల్ వారిచే ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపు కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మరియు స్థానిక ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. డయాబెటిక్ ఫుట్, వెరికోవెన్స్, రక్తనాళాలు, సాధారణ ప్రసవం, మోకాళ్ళ సమస్య, మెదడు వ్యాధులు, చిన్నపిల్లల డాక్టర్ మరియు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు సహాయపడతాయని తెలిపారు, ఇటువంటి ప్రజాసేవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు వీర మహిళలకు మరియు ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయినింగ్ కమిటీ మెంబర్ ప్రజిత్ గౌడ్, కొల్లా శంకర్, శ్రీనివాస్ గోవిందా,పవన్, వీరబాబు మరియు వీర మహిళలు దుర్గ లక్ష్మి, రత్న వేణి, నాగ వరలక్ష్మి, రాధిక, సింధు, వానిదేవి, శ్రీదేవి, సరోజినీ, నారాయణమ్మ, సుజాత,సత్య, భూలక్ష్మి, సత్యవతి, నాగలక్ష్మి, కుమారి, వీర వేణి, విజయలక్ష్మి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఐదు సంవత్సరాలు విజయవంతం

- ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఎం.జి శేఖర్ రెడ్డి

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**




ఆశ సూపర్ మల్టీ స్పెషల్ హాస్పిటల్ ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని ఆరవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో మా సేవలు అందుకున్న ప్రజలకు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో 24 గంటలు సేవలు అందిస్తున్న ఆర్మూర్ లో ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 24/7 ప్రజలే దేవతలుగా భావిస్తూ ప్రతినిత్యం ప్రజల సేవలు నిర్వహిస్తున్న ఏకైక హాస్పిటల్ ఆశ హాస్పిటల్ డాక్టర్, ఎం జి, శేఖర్ రెడ్డి, డాక్టర్, వేముల బాల్ రెడ్డి, డాక్టర్, పద్మా రెడ్డి, డాక్టర్ అసిస్ మహమ్మద్ డాక్టర్లు ప్రతినిత్యం అందుబాటులో ఉంటారు.

# కొండాపూర్ లో నాలుగవ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభించిన : సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి. శైలేందర్ రెడ్డి

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో చిత్తరి కమల జ్ఞాపకార్థం కుమారుడు చిత్తరి సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఫోర్త్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి శైలందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శరీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చెన్న కుమారస్వామి క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి ఆలయానికి 630 సిమెంట్ బ్యాగుల విరాళం

- రూ.2 లక్షల విలువైన సిమెంట్ అందించిన ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**
నందిపేట్ లో నీ శ్రీ కేదారేశ్వర ఆయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ పనులకు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్ట్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి 630 సిమెంట్ బ్యాగులను విరాళంగా అందించారు. ఈ సిమెంట్ బ్యాగుల విలువ సుమారు రూ.2 లక్షలు.ఆలయ నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఆయన ఈ విరాళాన్ని అందించారు. ఈ సహకారం పట్ల అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.వినయ్ కుమార్ రెడ్డి దాతృత్వానికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డోంకేశ్వర్, నందిపేట్ మండలాలకు చెందిన అయ్యప్ప స్వామి భక్షులు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి ఇలాంటి సహకారం అందించడం అభినందనీయమని పేర్యొన్నారు.



# సిద్ధార్థ హైస్కూల్‌కు విశిష్ట విద్యాప్రదాత అవార్డు

- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి
ప్రిన్సిపాల్ విజయలక్ష్మిబి

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**



నందిగామలోని సిద్ధార్థ హైస్కూల్‌కు విశిష్ట విద్యాప్రదాత అవార్డు లభించింది విద్యారంగంలో పాఠశాల అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు తిరుపతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, కరస్పాండెంట్ రామ్మోహన్ అవార్డును స్వీకరించారు
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల నిరంతర సాధనతో విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు చదువుతో పాటు నైతిక విలువలు మంచి నడవడికను అలవర్చుకోవాలని లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు సిద్ధార్థ హై స్కూల్ కరస్పాండెంట్ రామ్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు పాఠశాలకు అవార్డు లభించడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు

# స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతమే లక్ష్యం

- జగన్‌ను కలిసిన నందిగామ వైఎస్సార్‌సీపీ నేత

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**



వైఎస్సార్‌సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని నందిగామ నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ ప్రముఖ నాయకులు తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే డా.మొండితోక జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో నేతలు జగన్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని జగన్ సూచించినట్లు నేతలు తెలిపారు వార్డు స్థాయి నుంచి ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు పేర్కొన్నారు కంచికచర్ల వైఎస్సార్‌సీపీ నేత వేమా సురేష్ నందిగామ మైనార్టీ వైఎస్సార్‌సీపీ నేత షేక్ సుభాని మేస్త్రి తదితరులు జగన్‌ను కలిశారు రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కార్యకర్తలతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలను ఎదుర్కొంటామని వారు తెలిపారు

# ఫ్యాషన్ ఌ లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన చల్లా ధర్మారెడ్డి..




**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**
హనుమకొండ హంటర్ రోడ్‌లోని వేద కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ఫ్యాషన్ ఌ లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్‌ను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించారు.తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం వివిధ స్టాళ్లను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ రంగాల్లో వస్తున్న నూతన ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఇటువంటి ఎగ్జిబిషన్లు వ్యాపారవేత్తలకు, ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలకు తమ ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేసుకునేందుకు మంచి అవకాశాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. నిర్వాహకులు భవిష్యత్తులో మరిన్ని విజయవంతమైన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# అశ్వారావుపేటలో తెలంగాణ అండర్-20 బాలికల కబడ్డీ పోటీలు ఘనంగా ప్రారంభం

– ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సారథ్యంలో అశ్వారావుపేటలో రాష్ట్రస్థాయి క్రీడా సంబరం





**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):** అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జారె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అండర్--20 బాలికల కబడ్డీ పోటీలను రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అధిక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు గిరిజన ప్రాంతమైన అశ్వారావుపేటలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను నిర్వహించే సామర్థ్యం ఉందని నిరూపించేందుకు ఈ పోటీలు మంచి అవకాశమని పేర్కొన్నారు ప్రస్తుత ప్రభుత్వంలో మారుమూల ప్రాంతమైన అశ్వారావుపేటలో మినీ స్టేడియం నిర్మాణానికి పునాది వేశామని తెలిపారు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేసి భవిష్యత్తులో మరిన్ని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడా పోటీలతో పాటు ఇతర ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహించుకునేలా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని శ్రీనివాస రెడ్డి వెల్లడించారు రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ బాధ్యతను సద్వినియోగం చేసుకుంటూ వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే గారు వివరించారు క్రీడా పోటీలతో పాటు బతుకమ్మ వేడుకలను క్రీడాకారులతో కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రముఖులు ప్రజాప్రతినిధులు క్రీడాకారులతో కలిసి ఆటపాటల్లో పాల్గొని సందడి చేశారు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన బతుకమ్మ వేడుకలు క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపాయి ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తోందని తెలిపారు రాష్ట్రం నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో రాణించే క్రీడాకారులు మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు గ్రామీణ ప్రాంత యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ పట్టుదల జట్టుగా పనిచేసే లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు ఈ రాష్ట్రస్థాయి పోటీలు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను చాటుకునేందుకు మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు

5

# తెలంగాణ సాధనలో కేసీఆర్‌ది కీలక పాత్ర..

–జిల్లా దశాబ్ది ఉత్సవాల్లో ఉద్యమకారులు, ప్రముఖులకు ఘన సన్మానం



**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ జిల్లా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, న్యాయవాదులు, వైద్యులు, విద్యార్థి ఉద్యమకారులు, గాయకులను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు అన్ని నూతన జిల్లాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం పరిపాలన సౌలభ్యం కోసం అప్పటివరకు ఉన్న 10 జిల్లాలను 31 జిల్లాలుగా ఏర్పాటు చేసి, అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలను నిర్మించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లాకో వైద్య కళాశాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేసీఆర్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# ఒక స్నేహితుని మరణం స్నేహానికి మారుపేరుగా నిలిచిన స్నేహితులు డిఎస్పీ ఆదినారాయణ

- స్నేహం అంటే బ్రతుకున్నప్పుడే కాదు మరణం తర్వాత కూడా ఆదర్శంగా ఉండరని నిరూపించిన నిజమైన స్నేహితులు డిఎస్పీ
- స్నేహితుని దశ దిన రోజు అంత వారై అందరికీ ఆదర్శంగా నిలిచారు
- ప్రతి ఒక్కరు కూడా హెల్మెంట్ ధరించండి మీ ప్రాణాలను కాపాడుకోండి డిఎస్పీ






**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం వేపలగడ్డ లోని రూంకు సత్యనారాయణ ఇటీవల బైక్ పై వెళుతూ కుక్క అడ్డు రావడంతో డివైడర్ కి గుద్ది అక్కడికి అక్కడ మృత్యువు వడిలోకి వెళ్లారు,ఇట్టి విషయం తెలిసి స్నేహితులు శోక సంద్రంలో మునిగారు స్నేహితుని మరణం తట్టుకోలేక పోయారు దశ దిశ కార్యక్రమము అంతా తమై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఇట్టి కార్యక్రమానికి కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,సిఐలు,యస్.ఐలు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమములో ముందుగా డిఎస్పీ సత్యనారాయణ చిత్ర పటం కి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తప్పకుండా హెల్మెంట్ ధరించాలని లేని పక్షంలో అనుకోకుండా యాక్సిడెంట్స్ జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంది,అదే విధంగా సత్యనారాయణ స్నేహితులు స్నేహానికి ఆదర్శంగా నిలిచారని,స్నేహితుని పట్ల ప్రేమ అనురాగాలతో దశ దిన కార్యక్రమము చేయడం నిజంగా చాలా సంతోషకరం నిజమైన స్నేహానికి అర్థం పరమార్థం చూపించారని తెలిపారు అందరూ స్నేహితులు కూడా వీరి లాగే కష్టం వచ్చినప్పుడు ముందుండి నడిపించాలని తెలిపి అనంతరం సత్యనారాయణ తల్లితండులను కుటుంబ సభ్యులను డిఎస్పీ ఆదినారాయణ పరామర్శించారు ఈ కార్యక్రమములో ,1టౌన్ సిఐ జితేందర్,2టౌన్ సీఐ ఖాసిం,3టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి,యస్.బి సిఐ రాయల వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ యస్,ఐ గడ్డం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడు సిరిగద లక్ష్మీ నరసింహులుకు ఘన సన్మానం..



**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):** కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో జిల్లా పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడి గా ఎన్నికైన సిరిగద లక్ష్మీ నరసింహులు ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సిరిగద లక్ష్మీ నరసింహులు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పద్మశాలి సంఘం అభివృద్ధికి, సంఘ సభ్యుల ఐక్యతకు, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.ప్రమాణ స్వీకార మహోత్సవం, విజయోత్సవ సభలో, కామారెడ్డి పట్టణ పద్మశాలి అధ్యక్షుడు సబ్బాని హరికృష్ణ, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్,డిసిసి ఉపాధ్యక్షుడు పంపరి లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్,సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాయకపోడ్ కులస్థుల ప్రాచీన మూలాలు ఉన్న పాండవుల గుహలను సందర్శించిన కుల పెద్దలు



**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం నల్లమూడి గ్రామంలో నాయకపోడ్ కులస్థుల చారిత్రక మూలాలు,సంస్కృతి సంప్రదాయాలకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన పాండవుల గృహాలను నాయకపోడ్ కుల పెద్దలు,నల్లమూడి గ్రామస్తుల ఆధ్వర్యంలో సందర్శించారు,?గ్రామంలో సమీపంలో ఉన్న ఈ ప్రాచీన పాండవుల గుహలు/గృహాలను వీక్షించేందుకు విచ్చేసిన నాయకపోడ్ కుల పెద్దలకు స్థానికుల ఘన స్వాగతం పలికారు,చారిత్రక ప్రదేశాన్ని సమగ్రంగా పరిశీలించారు,నాయకపోడ్ చరిత్రకు ఇవి కీలక ఆధారం ఈ సందర్భంగా నాయకపోడ్ సేవా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబళ్ల రవి మాట్లాడుతూ...తమ కులానికి పాండవుల కాలం నాటితో ఎంతో విశిష్టమైన అనుబంధం ఉందని,నాయకపోడ్ సంస్కృతి మరియు పూర్వీకుల అనమాలు ఈ నేలతో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు,?"నల్లమూడి గ్రామ సమీపం లో ఉన్న ఈ పాండవుల గృహాలు కేవలం చారిత్రక కట్టడాలు మాత్రమే కావు,ఇవి మన నాయకపోడ్ పూర్వీకుల ఘనమైన చరిత్రకు,జీవన విధానానికి ప్రత్యక్ష ఆధారాలు,వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది" రానున్న రోజుల్లో నాయక పొడు కులస్తుల ఆధ్వర్యంలో నిత్య పూజలు నిర్వహించేలా గ్రామ కుల పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సేవా సంఘం నాయకులు జగ్గ పుల్లయ్య,పిట్టల మారేష్,గొల్ల వీరభద్రం,గంట వెంకటేశ్వర్లు,పాశం సత్యనారాయణ నల్లమూడి గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

10

# మెరుగైన వైద్య సేవలకు మీనాక్షి హాస్పిటల్ ప్రారంభం..

–పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో వైద్యం అందించాలి షబ్బీర్ అలీ




**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రామారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మీనాక్షి హాస్పిటల్‌ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మీనాక్షి హాస్పిటల్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.ఆసుపత్రి అనేది కేవలం వైద్యం అందించే ప్రదేశం మాత్రమే కాదని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆశను, ఆపదలో ఉన్నవారికి భరోసాను, వారి కుటుంబాలకు ధైర్యాన్ని అందించే పవిత్రమైన సేవా కేంద్రం అని పేర్కొన్నారు. నూతన ఆసుపత్రి ప్రారంభం కావడం సంతోషకరమని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రి కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సురేష్ (ఎంబీబీఎస్, ఎండీ), జనరల్ ఫిజీషియన్, మధుమేహ వ్యాధి నిపుణులు, డాక్టర్ మీనాక్షి (ఎంబీబీఎస్, ఎంఎస్), గైనకాలజిస్ట్ మాట్లాడుతూ.. వైద్యం ఒక వృత్తి మాత్రమే కాదని, మానవత్వానికి చేసే గొప్ప సేవ అని తెలిపారు. ఆసుపత్రి ద్వారా ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతోపాటు పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరల్లో వైద్యం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఉమ్మడి ఎండపల్లి వెల్గటూర్ మండల ప్రజలకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు : తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినా బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవం ఎంగిలి పూల బతుకమ్మతో శనివారం ప్రారంభం కాగా ఈ ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా ఉమ్మడి వెలగటూర్ మండల ప్రజలకు మహిళా సోదరీమణులకు



ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో పూలను ప్రకృతిని దేవత గా ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ అని ఎంగిలిపూల బతుకమ్మ ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే తొమ్మి ది రోజులు పండగను ఆనందోత్సవాల మధ్య ఆడుతూ పాడుతూ ముగిస్తారని తెలియజేస్తూ మహిళా సోదరీమణులకు ప్రజలకు మరోసారి బతుకమ్మ పండగ శుభాకాంక్షలు అని శు భాకాంక్షలు తెలియజేశారు

## కొమ్ముగూడెంలో ఘనంగా పెద్దమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం - 24 మంది భక్తుల మాలధారణ

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, కొమ్ముగూడెం గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాలు ఆది వారం నంగాప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన 24 మంది భక్తులు అమ్మవారి మాలధారణ



స్వీకరించారు. పూజారి వేద మంత్రాలతో వారికి రుద్రాక్ష మాలలు వేసి దీక్షా నియమాలను వివరించారు. 9 రోజుల పాటు ఈ 24 మంది భక్తులు అమ్మవారి దీక్షలో ఉండి, ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఆలయంలో జరిగే పూజలు, భజన కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

## నందిగామ డీవీఆర్ కాలనీలో ఘనంగా గ్యార్వీ షరీఫ్ వేడుకలు అన్నదాన కార్యక్రమం

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**
నందిగామ నియోజకవర్గ పరిధిలోని డీవీఆర్ కాలనీ ఫేజ్-3 ఉమా కాలనీలో మసీదు నిర్మాణం చేపట్టి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు దాతల అమూల్యమైన సహకారంతోనే ఈ మసీదు నిర్మాణం సాధ్యమైందని నిర్వాహకులు తెలిపారు ఈ మసీదును ఆనుకుని ఒక అరబిక్ మదర్సా



(శిక్షణా కేంద్రం) కూడా కొనసాగుతోందని పేర్కొన్నారు ఈ మదర్సాలో ఖురాన్ పఠన విధానం నమాజ్ చేసే పద్ధతులు మతపరమైన అంశాలు మరియు విలువలను నేర్పిస్తున్నట్లు వివరించారు పలువురు దాతలు పెద్దల సహకారంతోనే ఈ శిక్షణా కేంద్రం ఏర్పాటై నిరాటంకంగా నడుస్తోందని గుర్తుచేశారు అలాగే ముహమ్మద్ ప్రవక్త ప్రియ భక్తుడు సూఫీ గురువు హజ్రత్ గౌసుల్ ఆజం (షేక్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ) జ్ఞాపకార్థం జరుపుకునే పవిత్ర గ్యార్వీ షరీఫ్ సందర్భాన్ని పురస్కరించుకుని కాలనీలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కుల మత వర్గ విభేదాలు లేకుండా అందరికీ సమానంగా అన్నదానం నిర్వహించినట్లు నిర్వాహకులు వెల్లడించారు

# బిచ్కుందలో ట్రాన్స్‌ఫార్మర్ చోరీ కేసులో మరో అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్ట్..

### -19 ట్రాన్స్‌ఫార్మర్ చోరీ కేసుల్లో ప్రమేయం.. వాహనం, రాగి కాయిల్స్, పరికరాలు స్వాధీనం

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**
కామారెడ్డి జిల్లాలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న ముఠాకు చెందిన మరో అంతర్రాష్ట్ర నిందితుడిని బిచ్కుంద పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని పర్భాని జిల్లా జరి ప్రాంతం భుయ్ గల్లీకి చెందిన సత్నామ్ సింగ్ చందూ సింగ్ బావరి (39)ను ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుడికి 19 ట్రాన్స్‌ఫార్మర్ చోరీ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపన్‌పల్లి శివారులో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి, అందులోని రాగి తీగలు, బుష్ రాడ్లు, విద్యుత్ నూనెను దొంగిలించారు. విద్యుత్ శాఖ సహాయ ఇంజినీర్ సోలేటి పవన్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బిచ్కుంద సీఐ రవికుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ గౌడ్, ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం ఫట్లపూర్ శివారులోని రాజస్థాన్ ధాబా సమీపంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు, హోండా యునికార్న్ వాహనంపై అనుమానాస్పదంగా వెళ్తున్న సత్నామ్ సింగ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. బావమరిదితో కలిసి చోరీలు పోలీసుల విచారణలో సత్నామ్ సింగ్ తన బావమరిది తక్ షంషేర్ సింగ్‌తో కలిసి కామారెడ్డి జిల్లాలో జాతీయ రహదారుల పక్కన ఉన్న వ్యవసాయ పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు వెల్లడైంది. ట్రాన్స్‌ఫార్మర్లను కిందకు దించి, వాటిలోని రాగి కాయిల్స్‌ను అపహరించేవారని పోలీసులు తెలిపారు. ఇదే ముఠాకు చెందిన షంషేర్ సింగ్‌ను భిక్నూర్ పోలీసులు గతంలో అరెస్ట్ చేసి, అక్టోబర్ 10న కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. చోరీలకు ప్రత్యేక పద్ధతి నిందితులు చోరీలకు వెళ్లే ముందు సెల్‌ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసేవారు. సైకిల్ ట్యూబ్ సహాయంతో రంపపు బ్లేడ్‌ను పొడవాటి కర్రకు కట్టి, విద్యుత్ సరఫరాను నిలిపివేసిన అనంతరం ట్రాన్స్‌ఫార్మర్లను కిందకు దించేవారు. స్పానర్లు, కట్టర్ల సహాయంతో వాటిలోని రాగి తీగలను అపహరించేవారని పోలీసులు వెల్లడించారు. నిందితుడి నుంచి చోరీలకు ఉపయోగించిన హోండా యునికార్న్ ద్విచక్ర వాహనం (ఎం.హెచ్ 22 బి.జె.7881),





వివో వై39 5జీ మొబైల్ ఫోన్, టార్చ్‌లైట్, స్క్రూడ్రైవర్, కట్టర్, కటింగ్ ప్లయర్, సుత్తి, పొడవాటి ఇనుప రాడ్, రాగి కాయిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాల చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. నిందితుడిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన బిచ్కుంద సీఐ రవికుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ గౌడ్, ఎస్‌హెచ్ఓ గుండెల రాజు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఐటీ కోర్ టీమ్, హెడ్ కానిస్టేబుల్ గణపతి, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, లక్ష్మీకాంత్, మోహన్‌లను జిల్లా ఎస్పీ అభినందించినట్లు సీఐ రవికుమార్ తెలిపారు.

4

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యం చల్లా ధర్మారెడ్డి

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**
పట్టభద్రుల ఓటరు నమోదుపై ఆత్మకూరు, గీసుగొండ, జీడబ్ల్యూఎంసీ 15, 16, 17 డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమన్వయ సమావేశం రాబోయే వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కంకణబద్ధులై పనిచేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టభద్రుల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, పట్టభద్రుల ఓటరు నమోదుపై ఆత్మకూరు, గీసుగొండ మండలాలు, జీడబ్ల్యూఎంసీ 15, 16, 17 డివిజన్ల పార్టీ నాయకులతో హన్మకొండలోని వారి నివాసంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో చల్లా ధర్మారెడ్డి మాట్లాడారు. గతంలో పరకాల నియోజకవర్గ పరిధిలో సుమారు 19,500 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, ఈసారి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

#### ఓటరు నమోదులో నిర్లక్ష్యం వద్దు

ఓటర్ల నమోదు, పర్యవేక్షణ కోసం క్లస్టర్లను ఏర్పాటు చేసి సమన్వయకర్తలను



నియమించినట్లు తెలిపారు. గ్రామాలు, డివిజన్ల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించి, ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్యులు, న్యాయవాదులు, బ్యాంకు ఉద్యోగులతో పాటు డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు నిండిన అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. గతంలో ఓటు నమోదు చేసుకున్నవారు సైతం తాజా ఓటరు జాబితా కోసం నిబంధనల ప్రకారం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరాన్ని వారికి వివరించాలన్నారు.

#### కాంగ్రెస్ పాలనకు పట్టభద్రులే బుద్ధి చెప్పాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, నిరుద్యోగులు, యువత, ఉద్యోగుల సమస్యలపై ప్రజల్లో చర్చ జరగాలని చల్లా ధర్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో ఎండగట్టాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధించే విజయం రాబోయే మున్సిపల్ కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తకు బాధ్యత అప్పగించి సమష్టిగా పనిచేస్తే బీఆర్ఎస్ విజయానికి బలమైన పునాది వేయవచ్చని అన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు పూర్తయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆత్మకూరు, గీసుగొండ మండలాలు, జీడబ్ల్యూఎంసీ 15, 16, 17 డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బేతవోలులో గ్యాస్ సిలిండర్ పేలుడు ఇద్దరికి తీవ్ర గాయాలు

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**
సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో తల్లి, కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. సిలిండర్ పేలడంతో ఒక్కసారిగా ఇంట్లో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం సూర్యాపేటకుతరలించారు. బేతవోలు గ్రామానికి చెందిన గుంజ శివ, 25 సంవత్సరాలు, ఆయన తల్లి గుంజ వెంకమ్మ, 46 సంవత్సరాలు, గ్యాస్ సిలిండర్ పేలుడులో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది.



# వ్యవసాయ కార్మికులను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):
సమస్యల పరిష్కారానికి సమరశీల ఉద్యమాలు.22 ఏ భూముల వివరాలు బహిరంగపర్చాలి.-బుర్రి ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు.వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనం చేయాలి.-మచ్చ వెంకటేశ్వర్లు.జాతీయ కమిటీ సభ్యులు.-ఉత్సాహ భరితంగా జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు.జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు అన్నవరపు కనకయ్య.బూర్గంపాడు:, : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు అనేక హామీలిచ్చి మోసం చేశాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, జాతీయ కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు.ఆదివారం నాడు సారపాక గ్రామంలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు, ఈ సందర్భంగా క్లాసుల ప్రారంభ సూచికగా జిల్లా అధ్యక్షులు అన్నవరపు కనకయ్య జెండా ఆవిష్కరణ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, వ్యవసాయ కార్మికుల పై ప్రభావం "అంశాన్ని మచ్చ వెంకటేశ్వర్లు,"నూతన వర్గాలు,వర్గ పోరాటాలు"అనే అంశాన్ని బుర్రి ప్రసాద్,"సంఘం నిర్మాణం -కర్తవ్యాలు"అనే అంశాన్ని రేపాకుల శ్రీనివాస్ లు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా స్విస్ బ్యాంక్ నుంచి నల్లదనం తెచ్చి పేదలందరినీ కోటీశ్వరులను చేస్తానని హామీ ఇచ్చారన్నారు, మూడు సార్లు ప్రభుత్వం నడుపుతున్న బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచిందన్నారు.పేదలందరికీ ఇల్లు నిర్మించి ఇస్తామన్న ప్రభుత్వం కార్పోరేట్లకు డబ్బు కోటలు నిర్మిస్తుందన్నారు, కార్పోరేట్లతో మిలాఖత్ అయి సహజ వనరులు మొత్తం లూటీ చేస్తుందన్నారు. శ్రమను నమ్ముకుని జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనం చేయాలని డిమాండ్ చేశారు, పెన్షన్ సౌకర్యం, మెడికల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.భూమి లేని పేదలందరికీ సాగు భూమి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ భూములు కాజేస్తున్న పెద్దలపై చర్యలు తీసుకోని ప్రభుత్వం, పేదలు ఇండ్లు నిర్మించుకున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు మరచిందన్నారు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయకుండా వ్యవసాయ



కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.పేదల స్వాధీనంలో ఉన్న భూములు 22ఏ భూములుగా నిషేదిత జాబితాలో పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు,ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వినోద, బత్తుల వెంకటేశ్వర్లు, నిమ్మల వెంకన్న, మర్మం చంద్రయ్య, ముదిగొండ రాంబాబు, ఆలేటి కిరణ్,యాసా నరేష్,సోలం నాగరత్నం, గడ్డం స్వామి,బందెల చంటి, జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్కే అబీద,కోట బాలక్రిష్ణ, సుగుణ, రాచబంటి కోటేశ్వరరావు,సిఐటియు మండల నాయకులు కనకం వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు,ఐద్వా మండల కార్యదర్శి పాపినేని సరోజిని, తదితరులు పాల్గొన్నారు
9

# బాలికల హక్కుల పరిరక్షణతోనే సమసమాజ నిర్మాణం సాధ్యం

**- అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ప్రముఖ న్యాయవాది కురగంటి రాంబాబు పిలుపు**

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):
బాలికలకు విద్య భద్రత సమాన అవకాశాలు కల్పించి వారి హక్కులను పరిరక్షించినప్పుడే సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధ్యమవుతుందని అడ్వకేట్ కురగంటి రాంబాబు పేర్కొన్నారు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికల ప్రాధాన్యతను వివరిస్తూ ఆయన ఒక సందేశాత్మక కవిత ద్వారా సమాజానికి పలు కీలక అంశాలను తెలియజేశారు బాలిక అంటే బలహీనత కాదని భవిష్యత్తుకు పునాది అని బాలికల అభివృద్ధి కుటుంబ ప్రగతికి సమాజ వికాసానికి దేశాభివృద్ధికి కీలకమని ఆయన తన కవితలో



వివరించారు ఆడపిల్లల పట్ల వివక్షను విడనాడి బాలబాలికలను సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రతి కుటుంబం ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు బాలికలకు నాణ్యమైన విద్య అందించడం బాల్యవివాహాలను అరికట్టడం వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం చట్టబద్ధమైన హక్కులపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు బాలికలు తమ కాళ్లపై తాము నిలబడి ఆత్మవిశ్వాసంతో తమ జీవితానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రభుత్వాలు సామాజిక సంస్థలు సహకరించాలని పిలుపునిచ్చారు మహిళలు బాలికల సాధికారత కేవలం ఒకరోజు నిర్వహించే కార్యక్రమాలకు పరిమితం కాకూడదని వారి గౌరవం స్వేచ్ఛ సమానత్వం ప్రతిరోజూ ఆచరణలో కనిపించాలని ఆయన స్పష్టం చేశారు బాలికలపై వివక్ష చూపే ఆలోచనా ధోరణులను మార్చి వారికి సమాన అవకాశాలు కల్పించడం ద్వారా ఆరోగ్యకరమైన అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు బాలికకు గౌరవం సమాజానికి సంస్కారం బాలికకు విద్య దేశానికి ప్రగతి బాలికకు సమానత్వం సమసమాజ నిర్మాణానికి పునాది అనే సందేశంతో ప్రతి ఒక్కరూ బాలికల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని అడ్వకేట్ కురగంటి రాంబాబు పిలుపునిచ్చారు అడ్వకేట్ కురగంటి రాంబాబు

# గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బేబీ రుక్సానా ఆరోగ్య పరిస్థితిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):
హైదరాబాద్ మంత్రి ఆదేశాలతో ఆయన కార్యాలయ అధికారులు శనివారం ఉదయం గాంధీ హాస్పిటల్‌కు వెళ్లి పాప, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ ఉషారాణి గారితో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పాప ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పాపకు పుట్టుకతోనే పెద్ద పేగు సమస్య ఉందని, ఈ సమస్యకు పాప పుట్టినప్పుడే నీలోఫర్‌లో సర్జరీ చేశారని ఉషారాణి తెలిపారు.ఇటీవలే గాంధీలో పాపకు మరో సర్జరీ జరిగిందని, మరో 3 నెలల తర్వాత ఇంకొక సర్జరీ చేయాల్సి ఉందని ఆమె వివరించారు.పాపకు చికిత్స విషయంలో ఎలాంటి సమస్య లేదన్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు.కుటుంబ కలహాలు, ఆర్థిక పరిస్థితుల వల్లే రుక్సానా తల్లి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నదని ఉషారాణి తెలిపారు.కుటుంబ పరిస్థితులు, సరియైన ఉపాధి లేకపోవడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాప తల్లి మంత్రి కార్యాలయ అధికారులకు తెలిపారు.భర్త వదిలేసి వెళ్లిపోయాడని, అద్దె ఇంట్లో ఉంటూ, దొరికిన పని చేసుకుంటూ తానే ఇద్దరు ఆడపిల్లల్ని పోషించుకుంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.ఏదైనా ఉపాధి కల్పించాలని ఆమె కోరగా, ఈ విషయాన్ని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించారు. పాప తల్లికి గాంధీ హాస్పిటల్‌లోనే, ఆమె అర్హతకు తగిన



ఉద్యోగం కల్పించాలని సూపరింటెండెంట్ ఉషారాణికి సూచించారు.పాపకు గాంధీలోనే పూర్తిస్థాయిలో మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. రుక్సానా తల్లికి వారం రోజుల్లో ఉద్యోగం కల్పిస్తామని ఉషారాణి వెల్లడించారు.

# దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలి (ఎస్ఎఫ్ఐ)

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):
నందిగామ మండలలో దసరా సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించిన విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నందిగామ మండలకార్యదర్శి షేక్ ఖజా మాట్లాడుతూ నందిగామలోని కొన్ని జూనియర్ కళాశాలలు స్కూళ్లల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా దసరా సెలవులు ఇవ్వకుండా విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు నందిగామ నగరంలో ఉన్న జూనియర్ కళాశాలలు కార్పొరేట్ మరియు ప్రైవేట్ స్కూళ్లల్లో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తుంటే విద్యార్థులను బయటికి పంపించేశామని చెప్పారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సెలవు దినాల్లో తరగతులు నిర్వహించకుండా చూడాలని అలా నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ హస్సన్ గోపీచంద్ షేక్ షఫీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పెద్దల అమావాస్య అన్నదానం ఎంతో పుణ్యకార్యం

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ నెంబర్--2 స్కూల్ పక్కన గల సయోధ్య హోమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ పట్టణ నిరాశ్రయుల



ఆశ్రమ కేంద్రంలో నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల నాగార్జున,మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, మాల మహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సట్టు నాగయ్య అమ్మానాన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ పెద్దల అమావాస్య అనగానే పెద్దల పేరు మీద ఎవరికో ఒకరికి కూరగాయలు, బియ్యం దానం చేయడం జరుగుతుంది. కానీ నాగయ్య ఒక అడుగు ముందుకేసి వారి అమ్మానాన్న సట్టు కాశయ్య నరసమ్మ ల పేరు మీద అనాధలకు,నిరాశ్రయులకు, అభాగ్యులకు అన్నదానం చేయడం అనేది ఎంతో పుణ్యకార్యమని అన్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సట్టు మహేశ్వరి,సట్టు హరిప్రసాద్,జ్యోతి, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు, కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు పెద్దిరెడ్డి కళ్యాణ్ బాబు, మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు రఫీ, సాకాని ప్రదీప్,అమీర్, బాసాని ప్రదీప్,సాయిచరణ్, కోడూరి నవీన్, హనుమాన్, భాగ్యరాజ్, భరత్, మున్న తదిరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధంగాఉన్న జోగిపేట మున్సిపాలిటీ లోని నర్సింగ్ కళాశాల

**- అభివృద్ధి లక్ష్యం - ప్రజా సంక్షేమమే ధ్యేయం**

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):
అందోల్ నియోజకవర్గం అందోల్ జోగిపేట మున్సిపాలిటీ లో గౌరవ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి




కృషితో ఆందోల్--జోగిపేట మున్సిపాలిటీలో రూ. 43 కోట్ల భారీ నిధులతో నిర్మించిన నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పూర్తయ్యాయి.ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సదుపాయాలు అందించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక నిర్మాణం ప్రస్తుతం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది.నర్సింగ్ విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యా అవకాశాలు కల్పిస్తూ, వైద్య రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దేందుకు ఈ కళాశాల దోహదపడనుంది.ఆందోల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ... ప్రజల ఆకాంక్షలను సాకారం చేస్తున్న అభివృద్ధి ప్రస్థానంలో మరో కీలక అడుగు!

# అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి వరంగల్ కింగ్స్ జట్టు ఘన విజయం

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):
అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డికి చెందిన వరంగల్ కింగ్స్ జట్టు కరుణగిరి సి ఆర్ వై ఏ 2026 క్రికెట్ టోర్నమెంట్ లో వరంగల్ కింగ్స్ జట్టు సత్తా చాటింది ఉత్కంఠ భరిత మ్యాచ్లో 25 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది తొలుత బ్యాటింగ్ చేసిన వరంగల్ కింగ్స్ జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 213 ఓవర్లలో పరుగుల భారీ స్కోరు సాధించింది అనంతరం లక్ష్య చేదనకు దిగిన కరుణగిరి స్ట్రాయిన్ జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 108 పరుగులు మాత్రమే చేయగలిగింది బ్యాటింగ్లో శ్రీకాంత్ రెడ్డి నిఖిల్ రెడ్డి అద్భుత ప్రదర్శన చేయగా బౌలింగ్లో ఏరువా మహేష్ రెడ్డి కీలక వికెట్లు తీసి జట్టు విజయంలో తన వంతు పాత్ర పోషించారు ఈ విషయం వరంగల్ కింగ్స్ జట్టు తమ ఆట తీరుతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంది జట్టు సభ్యుల సమిష్టి కృషి అద్భుతమైన బ్యాటింగ్ కట్టుదిట్టమైన బౌలింగ్ ఈ విషయానికి ప్రధాన బలంగా నిలిచాయి అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి వరంగల్ కింగ్స్ జట్టుకు టీం ఏబీఆర్ తరపున హృదయపూర్వక అభినందనలు రాబోయే మ్యాచ్లలోనూ ఇదే జోరు కొనసాగించి మరిన్ని విషయాలు సాధించాలని ఆకాంక్షిద్దాం.



# గార్లపల్లి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగం

- దామోదర్ రాజనర్సింహ గారి కృషితో రూ.19 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని మునిపల్లి మండలం గార్లపల్లి వద్ద రూ.19 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి ప్రత్యేక చొరవ, కృషి ఫలితంగా ఈ వంతెన



నిర్మాణ పనులు ముందుకు సాగుతున్నాయి. ఈ వంతెన పూర్తయితే గార్లపల్లి పరిసర 10 గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు, రవాణా సౌకర్యాలు మెరుగుపడి స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. మునిపల్లి మండల అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వంతెన నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారికి మునిపల్లి మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాసేవే లక్ష్యంగా గురజాల శ్రీరామ్ రెడ్డి ప్రస్థానం

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):** ఎంపీటీసీగా, సర్పంచిగా గ్రామాభివృద్ధికి కృషి.. బీజేపీ నాయకుడిగా పార్టీకి సేవలు ఫౌండేషన్ ద్వారా సామాజిక, విద్యా, వైద్య సేవలు ప్రజాసేవను లక్ష్యంగా చేసుకుని గ్రామస్థాయి ప్రజాప్రతినిధిగా, రాజకీయ నాయకుడిగా, సామాజిక సేవకుడిగా గురజాల శ్రీరామ్ రెడ్డి అందించిన సేవలు ఆయన ప్రజా జీవితంలో ముఖ్యమైన భాగంగా నిలిచాయి. హనుమకొండ జిల్లా, దామెర మండలం, దామెర గ్రామానికి చెందిన ఆయన 2013 నుంచి 2018 వరకు ఎంపీటీసీగా, 2018 నుంచి 2023 వరకు గ్రామ సర్పంచిగా సేవలందించారు. ఈ పదవీకాలాల్లో గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేశారు.

### ప్రజాప్రతినిధిగా గ్రామాభివృద్ధికి కృషి

ఎంపీటీసీగా ఐదేళ్లు, సర్పంచిగా ఐదేళ్లు మొత్తం పదేళ్లపాటు ప్రజాప్రతినిధిగా పనిచేసిన గురజాల శ్రీరామ్ రెడ్డి గ్రామ ప్రజల అవసరాలు, స్థానిక అభివృద్ధి అంశాలపై దృష్టి సారిస్తూ తన బాధ్యతలను నిర్వహించారు. దామెర గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో కృషి చేశారు.

### భారతీయ జనతా పార్టీలో వివిధ బాధ్యతలు

భారతీయ జనతా పార్టీలో కూడా గురజాల శ్రీరామ్ రెడ్డి వివిధ బాధ్యతలు నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా పార్టీకి సేవలందించారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ, సంస్థాగత బాధ్యతలను నిర్వహిస్తూ రాజకీయ రంగంలో తన పాత్రను కొనసాగించారు.

### శ్రీరామ్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవలు

శ్రీరామ్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా వరంగల్ ప్రాంతంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులకు విద్యా సహాయం, పేదలకు సామాజిక సహాయం, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అన్నదానం, ఆహార పంపిణీ, వస్త్రాల పంపిణీ వంటి కార్యక్రమాలు ఈ సేవల్లో భాగంగా ఉన్నాయి.అలాగే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు సహాయం అందించడం వంటి కార్యక్రమాల ద్వారా సమాజ సంక్షేమానికి తోడ్పడే ప్రయత్నాలు జరిగాయి.

### విద్యార్థి దశ నుంచే సేవాభావం

గురజాల శ్రీరామ్ రెడ్డి గారు విద్యార్థి దశలో జాతీయ సేవా పథకం లో వాలంటీర్‌గా పనిచేశారు. 1994--1997 మధ్య ఎన్‌ఎస్‌ఎస్ సేవలకు సంబంధించిన మెరిట్ సర్టిఫికెట్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయం పేరుతో పొందారు. 1996--97 సంవత్సరానికి సర్దార్ పటేల్ కళాశాల నుంచి ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్‌గా గుర్తింపు పొందారు. 1997లో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నందుకు



ప్రశంసా పత్రాన్ని కూడా అందుకున్నారు.సామాజిక సేవకు గౌరవ గుర్తింపు గురజాల శ్రీరామ్ రెడ్డికి "డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ పేరుతో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఒక ధ్రువపత్రంలో పేర్కొనబడింది. ఆ ధ్రువపత్రంపై 2026 అక్టోబర్ 10వ తేదీ ఉంది. ఈ గౌరవానికి సంబంధించిన సంస్థ వివరాలు, గుర్తింపు స్థితిని ప్రచురణకు ముందు ధ్రువీకరించుకోవాలి.ప్రజాప్రతినిధిగా గ్రామాభివృద్ధికి కృషి చేయడం, రాజకీయ రంగంలో పార్టీ బాధ్యతలు నిర్వహించడం, ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి విభిన్న రంగాల్లో ఆయన ప్రయాణం కొనసాగింది.ప్రజాసేవ, గ్రామాభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల బాధ్యతతో పనిచేయడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందనే సందేశాన్ని గురజాల శ్రీరామ్ రెడ్డి సేవా ప్రస్థానం తెలియజేస్తోంది.

# టీఆర్ఎస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అశోక్ మహుల్కర్ ఏకగ్రీవ ఎన్నిక

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):**



ఆసిఫాబాద్, అక్టోబర్ 11: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అశోక్ మహుల్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు నిర్వహించిన సంస్థాగత ఎన్నికల్లో ఆయనను ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కిర్మిళ్ల వినోద్ చారి, సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కావేటి సవితా మనోహర్ ప్రకటించారు.ఈ ఎన్నికల్లో పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కావేటి మనోహర్, జాయింట్ సెక్రటరీలుగా కాగజ్‌నగర్‌కు చెందిన మాచర్ల శ్రీనివాస్, ఆసిఫాబాద్‌కు చెందిన సాయికుమార్, యశ్వంత్ రావు ఎన్నికయ్యారు. జిల్లా కోశాధికారిగా ఎండీ మోసిన్, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా మహమ్మద్ అర్షద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా మహిళా అధ్యక్షురాలిగా రాథోడ్ పుష్పలత, జిల్లా అధికార ప్రతినిధులుగా ఆత్రం వినోద్, శశికళ ఎన్నికయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా అబ్బా తాలిబ్, పెందూర్ ధర్ము, నైతమ్ తిరుపతి, జే. కరుణాకర్, పెందూర్ దౌలత్, జీవన్‌లను ఎంపిక చేశారు.అదేవిధంగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా దుర్గం శ్యామ్‌రావు, ట్రేడ్ అండ్ కామర్స్ విభాగం అధ్యక్షుడిగా మైనొద్దీన్, సోషల్ మీడియా ప్రతినిధిగా షేక్ అదిల్, ఈబీసీ విభాగం అధ్యక్షుడిగా జాడి నందకిషోర్, ప్రజా ఉద్యమకారుల విభాగం అధ్యక్షుడిగా చోటును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కిర్మిళ్ల వినోద్ చారి తెలిపారు.పార్టీ సంస్థాగత ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించి, వివిధ విభాగాలకు బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులు పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కార

# ఖబడ్దార్ బీజేపీ నాయకులారా...!

- కేసీఆర్ పాలనలోనే ప్రజలకు చేరువైన పరిపాలన
- పరకాల అభివృద్ధిలో చల్లా ధర్మారెడ్డి కృషి మరువలేనిది

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 33 జిల్లాలను ఏర్పాటు చేసి, జిల్లా కలెక్టరేట్లు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.గతంలో జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, దూరప్రాంతాల నుంచి కలెక్టరేట్ కార్యాలయాలకు చేరుకోవడానికి ఎంతో సమయం, డబ్బు ఖర్చు చేయాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడంతోపాటు, ప్రభుత్వ శాఖలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.జిల్లాల ఏర్పాటు ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించిన కేసీఆర్ సేవలకు కృతజ్ఞతగా జిల్లా



కేంద్రాల్లో ఆయన చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు.

### పరకాల అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు బీజేపీ నాయకులకు ఉందా..?

పరకాల నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విశేష కృషి చేశారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం, ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, వైద్య సదుపాయాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆయన కృషి చేశారని తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ నిధులు తీసుకువచ్చి పరకాల నియోజకవర్గ అభివృద్ధికి చల్లా ధర్మారెడ్డి పాటుపడ్డారని అన్నారు. ముఖ్యంగా రెవిన్యూ డివిజన్, పరకాల ప్రాంతంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని పేర్కొన్నారు.

### అభివృద్ధిపై చర్చకు సిద్ధం.. బీజేపీ నాయకులు సిద్ధమా?

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని నాయకులు అన్నారు. రాజకీయ విమర్శలు చేయడం సులభమే కానీ, ప్రజలకు చేసిన అభివృద్ధి పనుల గురించి మాట్లాడటం ముఖ్యమని హితవు పలికారు.ఖబడ్దార్ బీజేపీ నాయకులారా! పరకాల నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడే ముందు గతంలో జరిగిన అభివృద్ధిని గుర్తించండి. ప్రజలకు ఎవరు ఏమి చేశారో ప్రజాక్షేత్రంలో చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. మీకు నిజంగా ధైర్యం ఉంటే అభివృద్ధిపై చర్చకు రండి.పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలపై బహిరంగ చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తిస్తున్నారని, పరకాల నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ప్రజలకు చేసిన అభివృద్ధే మా బలం.. ప్రజల ఆశీర్వాదమే మా ధైర్యం.. పరకాల అభివృద్ధే మా లక్ష్యం!

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):** ఆత్మకూరు మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన బయ్యు పద్మ, తనుగుల సాంబయ్య (డేవిడ్ రాజ్), కట్ల కావ్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ





సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- బీఆర్ఎస్ నాయకుడు లకావత్ గిరిబాబు

**అక్టోబర్ 12 (సందేశం టైమ్స్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో కృషి చేయాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా లకావత్ గిరిబాబు మాట్లాడుతూ.. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు తమ పరిధిలోని పట్టభద్రులను సమన్వయం చేసుకుంటూ నమోదు ప్రక్రియను పర్యవేక్షించాలని కోరారు.వైరా నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టభద్రులు తమ వివరాలను అందించి, ఓటరు నమోదు ప్రక్రియకు అవసరమైన సహకారం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ సదుపాయాన్ని అర్హులైన పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీ ఎన్నికలు కీలకమని పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని లకావత్ గిరిబాబు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్



పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, గుండెపూడి ఉప సర్పంచ్ బాదావత్ నరేష్, పురస్తపురవు రామకృష్ణ, బూడిపూడి ప్రభాకర్, ఇల్లంగి తిరుపతి తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.